మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 247 | కర్నూలు | మంగళవారం అక్టోబర్ 07 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
SREECHAKRA NewsTV
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

# ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ**
**టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం**
**మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి**



ముంబయి,అక్టోబర్ 6(శ్రీచక్ర) విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఏపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# తిరుపతి ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

**చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసుల అప్రమత్తం**
**డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర గాలింపు...తనిఖీలు**



తిరుపతి,అక్టోబర్ 6(శ్రీచక్ర): తిరుపతి నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. సిఎం చంద్రబాబు మంగళవారం తిరుపతి పర్యటన నేపథ్యంలో బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు ..ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత పెంచారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**
**ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**
**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**



బెంగళూరు,అక్టోబర్ 6(శ్రీచక్ర) : సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కువ్వలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోంటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయో యని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

**రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం**
**వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ధి**
**కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు**




న్యూఢిల్లీ,అక్టోబర్ 6(శ్రీచక్ర) : పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ డిజైన్స్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయిను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశిరచిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ, అక్టోబర్ 6(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.




# బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల, జూబ్లీహిల్స్ బైపోల్ కూడా..

ఢిల్లీ, అక్టోబర్ 6:(శ్రీచక్ర) బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. దీంతో పాటు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కూడా నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది.ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ సారి ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసున్నామని, ప్రతి పోలింగ్ సేషన్‌లోనూ వెబ్‌క్యాసింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది.





# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్న**

అమరావతి,అక్టోబర్ 6(శ్రీచక్ర) టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ.18 కాగా.. కనిష్ఠం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు.



# సంపాదకీయం

## పీఓకేలో తిరుగుబాటు భారత్ కి ఆయుధమా..

పాక్ ఆక్రమిత కశ్మర్ లో ఇప్పుడు ప్రజా తిరుగుబాటు జరుగుతోంది. ప్రజలంతా పాక్ ప్రభుత్వంపై తిరుగబడుతున్నారు. అన్నీ స్తంభించిపోయాయి. ప్రజల్ని కట్టడి చేయడానికి పాకిస్తాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని పంపింది. వారు ఆందోళనలపై కాల్పులు జరిపి కొంత మంది చనిపోవడానికి కారణం అయ్యారు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇప్పుడు పీవోకేలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది.తిరుగుబాటుదారులు పాకిస్తాన్ ప్రభుత్వం వద్ద 30కిపైగా డిమాండ్లు పెట్టారు. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం చర్చలకు కమిటీని నియమించిది. ఆ డిమాండ్లను తీర్చేంత శక్తి పాక్ ప్రభుత్వం వద్ద లేదు. ఏదో విధంగా టైంపాస్ చేయాలని.. ఘర్షణలు చెలరేగకుండా.. తిరుగుబాటును ఆపేయాలని అనుకుంటోంది. అక్కడ జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపై భారత్ స్పందించింది. వాటికి పాకిస్తాన్ ను బాధ్యత వహించేలా చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతోంది. ఇటీవల ఆఫ్ఘన్ శివార్లలో సొంత దేశ ప్రజలపై సైన్యంతో మిస్సైళ్ల దాడి చేయించింది పాకిస్తాన్. ముప్పై మందికిపైగా చనిపోయారు. వారంతా టెర్రరిస్టులని పాక్ చెప్పుకుంది.ఓ వైపు బలూచిస్తాన్, మరో ఆఫ్ఘన్ సరిహద్దు ప్రాంతాలు, మరో వైపు పీవోకే ఇలా.. అన్ని వైపుల నుంచి పాకిస్తాన్ సమస్యలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో భారత్ పాకిస్తాన్ కు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఆ దేశం మళ్లీ ఉగ్రవాద కార్యకలాపాలను పెంచుతోందని .. ఈ సారి కుట్రలు చేస్తే ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తోంది.పహల్గాం దాడితో ఉగ్రవాదులపై ప్రతీకార చర్యగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత, పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి చర్చ జరుగుతోంది. కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకుంది. భారతదేశంలో పీవోకేలో చేరాలనే డిమాండ్లు పెరిగాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పీవోకే అనేది భారత్‌లోని భాగమే. త్వరలోనే పీఓకే భారతదేశంలో మళ్లీ చేరుతుందని చెప్పారు. పీవోకే యుద్ధం ద్వారా కాకుండా, చర్చల ద్వారా దేశానికి తిరిగి వస్తుందని అనుకోవాలా? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాశ్మీర్‌లోని ఒక భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నందుకు దేశ ప్రజలకు ఇది బాధాకరమైన విషయంగా మిగిలిపోయింది. గిల్గిట్ బాల్టిస్తాన్ నుంచి హుంజా లోయ వరకు భారతదేశంలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాం అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌ను తిరిగి తీసుకురావడం అనేది ప్రభుత్వం ప్రకటన మాత్రమేనా లేదా నిజంగా పీఓకేను తిరిగి భారత్‌లో విలీనం సాధ్యమవుతుందా అనే విషయాలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన కొన్ని సమాధానాలను ఇచ్చింది. పీవోకే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం అంటే పాకిస్తాన్‌పై చర్చలకు ఒత్తిడి పెంచడం. మరోవైపు భారత ప్రతినిధులు ప్రపంచంలోని పలుదేశాలకు వెళ్లి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని.. దాని ద్వారా ప్రపంచానికి కలుగుతున్న నష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరిస్తూ పాక్ పై దౌత్యపరంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పీవోకేను తిరిగి తీసుకురావడానికి రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. మొదటి మార్గం చర్చలు జరపడం, రెండవ మార్గం సైన్యాన్ని రంగంలోకి దింపి యుద్ధం చేయడం. పీవోకేపై మాట్లాడటానికి పాక్ మీద ఒత్తిడి పెంచి చర్చలకు రప్పించాలని ప్లాన్ చేస్తోంది కేంద్రం. అది అంత సులభం కాదు. 2019లో పార్లమెంట్‌లో అమిత్ షా పీవోకే గురించి ప్రకటన చేసినప్పుడు, దేశం మొత్తం భావోద్వేగానికి లోనైంది. పీవోకే భారత్ లోని ఓ ముక్క మాత్రమే కాదు, అది ముఖ్యమైన భాగం. గిల్గిట్ నుంచి బాల్టిస్తాన్ వరకు ఉన్న ప్రాంతం భూతల స్వర్గం లాంటిది.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భాగం మూడు భాగాలు అయింది. పాకిస్తాన్ ద్వారా చైనా ఆక్రమణలోకి వెళ్ళిన ఒక భాగం, దీనిని అక్సాయి చిన్ అని పిలుస్తారు. రెండవ భాగం గిల్గిట్ బాల్టిస్తాన్, మిగిలిన మూడవ భాగం పీవోకే. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని 5,180 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చింది. రెండవ భాగం అంటే గిల్గిట్‌లో 14 జిల్లాలు ఉండగా, మిగిలిన భాగం పీవోకేలో 10 జిల్లాలు ఉన్నాయి.స్వాతంత్ర్యం సమయంలో జమ్మూ కాశ్మీర్ రాజు హరి సింగ్ వేరుగా ఉండాలని చెప్పకపోతే పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ఈ భాగాన్ని ఆక్రమించేది కాదు. 1947లో విభజన తర్వాత కొన్ని రోజులకు పీవోకే ఏర్పాటు ప్రారంభమయింది. 1947 ఆగస్టు 12న హరి సింగ్ భారత్‌లోనూ, పాకిస్తాన్‌తోనూ ఉండనని నిర్ణయించుకున్నాడు. జమ్మూ కాశ్మీర్‌ను స్వతంత్ర ప్రాంతంగా ఉంచాడు. కానీ కొన్ని రోజుల తర్వాత పాకిస్తాన్ సైన్యం కాశ్మీర్‌లోకి చొచ్చుకువచ్చింది. 1947 అక్టోబర్ 22న – పాకిస్తాన్ గిరిజనులు ట్రక్కులలో కాశ్మీర్‌లోకి చొరబడ్డారు. అక్టోబర్ 23న జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించారు. దాని తరువాత. పాకిస్తాన్ పాలనపై అసంతృప్తి, పీవోకేను ఉగ్రవాద కేంద్రంగా ఉపయోగించడం ఓ కారణం. ఆపరేషన్ సింధూర్లో లష్క, జైష్ ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఎక్కువ భాగం పీవోకేలో ఉన్నాయి.పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో వారిపై వ్యతిరేకత వినిపిస్తున్న చిత్రాలు సర్వసాధారణం. పీవోకేలో ముజఫ్ఫరాబాద్, నీలం లోయ, మీర్‌పూర్, కోట్లీ వంటి ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలు చాలా అందంగా ఉంటాయి, కానీ పాకిస్తాన్ తమ స్వలాభం కోసం వాటి రూపురేఖలు మార్చింది. మీర్‌పూర్ నుండి భింబర్ లోయ వరకు నివసించే ప్రజలు పాకిస్తాన్ నుంచి విముక్తి పొంది శ్రీనగర్, సోనమార్గ్, గుల్మార్గ్ ప్రజల వంటి జీవితాన్ని కోరుకుంటున్నారు. ఇదంతా వ్యూహాత్మకమేనని అంచనా వేస్తున్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల .. చేయడానికి కూడా ప్రత్యేకమైన వ్యూహం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి దీర్ఘకాల లక్ష్యం. ఏ చిన్న అవకాశం వచ్చినా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేదు.

# రాయలసీమ డిక్లరేషన్ అమలుకై కృషి చేయాలి

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్










కర్నూలు, అక్టోబర్ 6 (శ్రీచక్ర): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాయలసీమ డిక్లరేషన్ ను అమలు చేసినందుకు ప్రతి బిజెపి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షునిగా సునీల్ రెడ్డి ప్రమాణస్వీకారం స్థానిక బిఎవస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు తనాన్ని తొలగించి సర్వత్ర అభివృద్ధి చేసేందుకు బిజెపి ఆధ్వర్యంలో డిక్లరేషన్ చేశామన్నారు. దానిని అమలుపరిస్తే రాయలసీమలో త్రాగు సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండడంతోపాటు, ఎన్నో పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి వారందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో తాను మంత్రిగా ఉన్నప్పుడు గుండ్రేవుల ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ ను తయారు చేయించామని, కానీ అప్పటి తెలంగాణకు చెందిన వారు అడ్డుకోవడంతో అది ముందుకు సాగలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని ప్రాజెక్టు పూర్తిచేస్తే మరింత సాగునీరు లభ్యమవుతుందన్నారు. రాయలసీమకు హక్కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి రాయలసీమకు అభివృద్ధికి అవసరమైన డిమాండ్లను ముందర పెట్టడం జరిగిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడే అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉండదు అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలకు 50 కోట్ల రూపాయల వరకు నిధులు అందించేదని ఇప్పుడు అవి రావటం లేదని వాటి సాధనకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కృషి చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. పార్టీలో ప్రస్తుతం యువత ఎక్కువగా ఉందని వీరంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్, బిజెపి రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రమౌళి, పురుషోత్తం రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదని, ఆరోగ్య కరమైన సమాజానికి పునాది

### రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్



కర్నూలు, అక్టోబర్ 06 (శ్రీచక్ర): ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి పని చేసినప్పుడే ''స్వచ్ఛ ఆంధ్ర'' సాధ్యమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్ తెలిపారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ మధ్యనే జపాన్ దేశం పర్యటనకు వెళ్లడం జరిగిందని , జపాన్ లో చెత్త నుండి ఆదాయం వచ్చే విధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.. ప్రస్తుతం అక్కడ చెత్త వేయటానికి చెత్తబుట్టలు లేవని, వారు చెత్తను నిర్దిష్టమైన స్థలాల్లో మాత్రమే చెత్త వేయటానికి చెత్తబుట్టలు ఉంటాయన్నారు. ఆ విధంగా వారు చేయడం, పరిశుభ్రత పాటించడం వలన స్వచ్ఛమైన పర్యావరణాన్ని సమకూర్చుకోగలిగారని తెలియజేశారు.. వారు ఆ స్థితికి రావడానికి దాదాపు 30 సంవత్సరాలు పట్టిందన్నారు. కర్నూలు నగరంలో వర్షానికి కాలువలు నిండిపోయి ఇబ్బందులకు గురి అవడానికి ముఖ్య కారణం మన ఇంటిలోని చెత్తను కాలువలో వేయటం అన్నారు. దీన్ని మనము అరికట్టి కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అవార్డులు రానివారు అవార్డులు వచ్చిన వారిని స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సారి అవార్డులు తెచ్చుకోవాలన్నారు. జపాన్ లో హైడ్రోజన్ ను ఇంధనం గా వినియోగించి కార్లు వాడుతున్నారని, మనం ఆ టెక్నాలజీని అలవర్చుకోవడానికి ఇంకా ఆలోచిస్తూ ఉన్నామన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సర్క్యులర్ ఎకనామిక్ పై ఆలోచిస్తూ ఉన్నారన్నారు. వాడేసిన ఖాళీ సీసాలు తిరిగి వాడుకలోకి తీసుకుని రావడానికి ప్రభుత్వము నుండి చర్యలు ఉంటాయన్నారు.ఈ విధంగా చేయడం వల్ల వేస్ట్ నుండి వివిధ రకాలుగా ఇతర ఉపయోగాలు ఉంటాయని ఆ విధంగా కర్నూల్ లో కూడా వేస్ట్ నుండి కరెంటు ఉత్పత్తి చేసే చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు ను పరిశుభ్రంగా ఉంచి పర్యావరణాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర తోనే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛత హి సేవ అనే నినాదంతో కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమన్నారు.. ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అదే విధంగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, ఉమ్మి వేయకుండా ఉండాలని అప్పుడే స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ సాధించుకోగలుగుతామన్నారు.. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో జిల్లా పర్యటనకి రావడం జరిగిందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సీఎం అస్యూరెన్స్ కింద 50 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను ప్రధానం చేసేందుకు 8 నెలలు జరిగిన స్వర్ణాంధ్ర స్వచంధ్ర కార్యక్రమంలో సెల్ఫ్ అసెస్మెంట్ చేయమని ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు.. అందులో భాగంగానే రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో ఈరోజు అవార్డులను ప్రధానం చేయడం జరిగిందన్నారు... అవార్డులు రానివారు గెలుపొందిన వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని వచ్చే సారి అవార్డులు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. ప్రజలు కూడా చెత్తను తడి పొడి చెత్తగా వేరుచేసుకొని పెట్టుకోవాలన్నారు... అనంతరం ఉత్తమ స్వచ్ఛ మున్సిపాలిటీ, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్లామ్ లెవెల్ ఫెడరేషన్, స్వచ్ఛ రైతు బజార్, స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్, స్వచ్ఛ బస్ స్టేషన్, స్వచ్ఛ ఎన్జీఓ లు, స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ పాఠశాల, స్వచ్ఛ అంగన్వాడి, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛ హాస్టల్ లు, స్వచ్ఛ పరిశ్రమలు, స్వచ్ఛ రెసిడెన్షియల్ పాఠశాలలు, స్వచ్ఛ పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ లకు మంత్రి, జాయింట్ కలెక్టర్ అవార్డ్ లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఐసిడిఎస్ పిడి విజయ, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# అక్టోబర్ 16 తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### ఆయా శాఖల అధికారులకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలి

### ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్





కర్నూలు, అక్టోబర్ 06 (శ్రీచక్ర): అక్టోబర్ 16 తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నన్నూరు సమీపంలోని మయూరి గార్డెన్స్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు స్థల పరిశీలన చేసి వేదిక, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేసే అంశంపై అధికారులతో చర్చించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన ను ప్రతిష్టాత్మకంగా భావించి విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. 16వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రధానమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారని, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు ఈ సభలో పాల్గొంటారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉందని, శక్తి సామర్థ్యాలన్నీ ఉపయోగించి, రాత్రింబవళ్లు పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. దేశమంతా ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరిస్తారని, అందువల్ల కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని, చాలా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి యూనియన్, స్టేట్ మినిస్టర్ లందరూ పాల్గొంటారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక, బ్యారికేడింగ్ , సభలో పాల్గొనే ప్రజలకు టాయిలెట్ సౌకర్యము, తాగునీరు, భోజన వసతి, విద్యుత్తు, హెల్త్, పారిశుధ్యం అన్ని విధులను ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధంగా, సక్రమంగా, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేయాలని స్పెషల్ ఆఫీసర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ సభ నిర్వహించే ప్రాంతం హెలిక్ పేడ్ వివిఐపి పార్కింగ్ వీఐపీ పార్కింగ్ పబ్లిక్ పార్కింగ్ అన్ని విధులను సక్రమంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి జెసిబి లు రేపటికి వస్తాయని, ఇప్పటినుంచి పనులను ప్రారంభించాలని అధికారులు ఆదేశించారు మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ముళ్ళ పొదలను తీసేయడం, పవర్ సప్లై, రోడ్ల నిర్మాణం తదితర పనులని ఈ నెల 9 వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, మెడికల్ కిట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శిని పట్టుకున్న పోలీసులు

నక్కపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర ):సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.గత ఇరవై మూడు రోజులుగా మత్స్యకారులు శాంతి యుతంగా బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని నిరసన తెలిపుతున్నారు, వారు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి రాజయ్య పేట వెళ్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామక్రృష్ణ ను పోలీసులు అప్రజాస్వామికంగా నక్కపల్లి మండలం ఉపమాకలో అడ్డుకోవడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలరాజు సిపిఎం జిల్లావర్గ సభ్యులు కమిటీ గా ప్రభుత్వ చర్యలు ఖండిస్తున్నాము.



## ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమీక్ష





యలమంచిలి, అక్టోబర్ 06(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో ఎమ్మెల్యే నివాసం వద్ద మీటింగ్ పెట్టారు. యలమంచిలి నియోజకవర్గంలో గల నాలుగు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులతో మండలాల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.ఈ సందర్భంగా సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిని ఉద్దేశించి అధికారులతో మాట్లాడుతూ ప్రతీ మండలంలో ప్రతీ గ్రామంలో నెలలో రెండు రోజుల పాటు ఉదయాన్నే గం.7లకు అధికారులతో కలిసి పర్యటిస్తానన్నారు.తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ బాగుండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆర్ అండ్ బి అచ్యుతాపురం కూడలిలో ఫ్లై ఓవర్ పనుల ప్రగతికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని సూచించారు.అలాగే విద్యుత్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా కరెంటు స్తంభాలను మార్చడానికి సాధ్యా సాధ్యాలు పరిశీలించాలని సూచించారు.పోలీసు శాఖ అధికారులతో మాట్లాడుతూ తమ తమ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణతో పాటుగా నేర నియంత్రణలు,అతి వేగంగా నడిపేవారిని పరిశీలించి, కౌన్సిలింగ్ ఎప్పటికప్పుడు ఇవ్వాలన్నారు.ప్రతీ గ్రామంలో పారిశుధ్యం దృష్ట్యా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పి4 సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీలలో విజయనగరం జిల్లా విద్యార్థులు గెలుపు





గొలుగొండ,అక్టోబర్ 6(శ్రీ చక్ర): మండలంలో ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్. 2025-26. పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ పోటీలలో. విజయనగరం జిల్లాకు చెందిన బాలురు. బాలికలు. ఫైనల్ కి చేరుకొని ప్రథమ బహుమతులు గెలుపొందారు. ఈ విజేతలకు నర్సీపట్నం పట్టణ సీఐ గోవిందరావు చేతుల మీదుగా. బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దిగ్విజంగా నడిపించినందుకు ఎస్సై తారకేశ్వరరావును గ్రామ పెద్దలు. యువత. క్రీడాకారులు. ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ లోచల సుజాత . మాజీ జెడ్పిటిసి చిటికల తారక వేణుగోపాల్. హైస్కూల్ పూర్వ విద్యార్థులు. గ్రామ పెద్దలు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## మండల స్థాయిలో చిత్రలేఖన వ్యాసరచన పోటీలు

కోటవురట్ల, అక్టోబర్ 06(శ్రీ చక్ర):జీఎస్టీ పై అవగాహన కొరకు మండల స్థాయిలో చిత్రలేఖన వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. కోటవురట్ల పి యం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ సుకుమార్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కె. వెంకటాపురం జల్లూరు స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయం,బాలికోన్నత,పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయి పోటీలకు తీసుకువెళ్ళడం జరుగుతుందని ఉపాధ్యాయులు బిఎస్ ప్రసాద్ తెలిపారు. పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు డేవిడ్, అప్పారావు, లవ రాజు, డ్రాయింగ్ టీచర్లు కృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## కోటవురట్ల మండలం కుమ్మర వీధిలో కవయిత్రి మల్లమాంబ విగ్రహావిష్కరణ





కోటవురట్ల, అక్టోబర్ 06(శ్రీ చక్ర):కోటవురట్ల మండలం కుమ్మర వీధిలో కవయిత్రి మల్లమాంబ విగ్రహావిష్కరణ,కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ శాలివాహనజిల్లా డైరెక్టర్ ఎం విజయకుమారి,విగ్రహ దాత జానకి హరి జానకి శ్రీను, మల్లమాంబ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ విజయకుమార్కి పూలు జల్లుతూఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ పొన్నాడ అప్పలకొండ, వైస్ ప్రెసిడెంట్ శ్రీను,దేవరపు అప్పల రాజు, దాసరి వెంకట్రావు,మండల ప్రెసిడెంట్ బుజ్జి,మానేపల్లి కృష్ణ, మానేపల్లి రాజేష్,జిల్లా నాయకులు మండల ప్రజా ప్రతినిధుల ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.సభాధ్యక్షుత అధ్యక్షత తాటిపూడి గురుమూర్తి నిర్వహించారు. డైరెక్టర్ కి కమ్యూనిటీ హాల్ మట్టి సమస్య తీర్చమని కమిటీ తరఫున వినతి పత్రం అందజేశారు.ఈ విషయం చైర్మన్ ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి కమ్యూనిటీ హాల్ మంజూరు కావడానికి ప్రయత్నం చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పన్న కావ్య అనకాపల్లి నానాజీ నిర్వహించడం జరుగుతుంది.విశాఖ జిల్లా అనకాపల్లి జిల్లా మన్యం జిల్లా శాలివాన మిత్రులందరు క విచ్చేస విందు కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఆహ్వానాన్ని జిల్లా నాయకులు జిల్లా కమిటీ సభ్యులకు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరించవలసిందిగా తెలియజేస్తున్నారు విగ్రహ ఆవిష్కరణ అనంతరం శాలివాహన మిత్రులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.వచ్చిన నాయకులందరికీ సాలువలతో సత్కరించారు.

## గైపూరి రాజుకి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఎం వి ఆర్

**-గైపూరి చేతిగాయం నిమిత్తం సహాయం**
**-దుర్గమ్మ మాలవిరమణలో భాగంగా గైపూరి ఎడమచేతికి గాయం**
**-విషయం తెలిసిన వెంటనే హుటాహుటన వెళ్లి పరామర్శించిన ఎం వి ఆర్**



అనకాపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర):తనను నమ్ముకున్న భక్తులకు కష్టం వస్తే, క్షణాల్లో ప్రత్యేక్షమైన దేవుడుని పురాణాలలో కథలలో మాత్రమే చూస్తూ ఉంటాం, వింటూ ఉంటాం కానీ, నేటి సమాజంలో అటువంటి సేవా గుణం, సహాయ గుణం ఉన్నటువంటి ఏకైక వ్యక్తి ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్ ) అనడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పవచ్చు. తన అనుచరగణంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, వారి కష్టాలుకు ఆర్థిక భరోసాతో పాటు వాళ్ల కుటుంబాలకు అండదండలు అందించే సహృదయం కలిగిన మహా మనిషిఎంవిఆర్ మాత్రమేననవచ్చు. తన వ్యక్తిగత అభిమాని, అనకాపల్లి జిల్లా వైసీపీ బూత్ వింగ్ అధ్యక్షులు గైపూరి రాజు చేతికి తగిలిన గాయానీ తాలుక వార్త విన్న వెంటనే, ఎం వి ఆర్ మనస్సు ఎంతో చలించి, రాజు ను పరామర్శించేందుకు సోమవారం పట్టణంలోని సత్యదేవ్ హాస్పిటల్ కు హుటాహుటాన వెళ్లి రాజు యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా, అతనికి 10. వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి ఎం వి ఆర్. ..మానవత్వాన్ని చాటుకున్నారు .అంతేగాక, మీకు గాని మీ కుటుంబానికి గాని ఎటువంటి అవసరం వచ్చినను తక్షణమేతనను సంప్రదించవలసిందిగా ఎం వి ఆర్ ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం, రాజు యొక్క ఆరోగ్య పరిస్థితిలను హాస్పిటల్ లోని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గైపూరి రాజు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## అనకాపల్లి ఎంపీ సీ.ఎం. రమేష్ చొరవతో నేటి నుండి అనకాపల్లి తిరుపతి ప్రత్యేక రైలు ప్రారంభం

**-ఫలించిన అనకాపల్లి ఎం.పీ కృషి**
**-అనకాపల్లి జిల్లా ప్రజల దీర్ఘకాల కోరిక నేటి నుండి నెరవేరనుంది.**
**-ప్రజల అభ్యర్థనపై వెంటనే స్పందించే ఎంపీకి ప్రజా సంఘాలు, నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు**



అనకాపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర): అనకాపల్లి నుంచి తిరుపతికి నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని జిల్లా ప్రజల తరపున పలువురు సంఘాలు, అసోసియేషన్ సభ్యులు చేసిన అభ్యర్థనలపై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం. రమేష్ ప్రత్యేకంగా చొరవ చూపడంతో ఈ రైలు ఏర్పాటు సాధ్యమైంది అని ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు, ప్రాంతీయ ప్రజలు ఎంపీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఎంపీ అడిగిన వెంటనే చర్యలు తీసుకుని, ప్రజల అభ్యర్థనకు అనుగుణంగా ఈ సౌకర్యాన్ని కల్పించినందుకు పలువురు ప్రజా సంఘాల నేతలు ప్రశంసించారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఇప్పటికే పలు మార్లు రైల్వే అధికారులతో నిరంతరం ఫాలోఅప్ చేస్తూ,సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అనకాపల్లి ప్రజలకు ఈ సౌకర్యం అందించేందుకు డాక్టర్ సీ.ఎం. రమేష్ కృషి చేశారు.ఆయన చొరవ ఫలితంగానే ఈ నెల 6వ తేదీ నుండి ప్రతి వారం ఒకరోజు అనకాపల్లి?తిరుపతి ప్రత్యేక రైలు నడవనుంది అని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రజలు, భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ సౌకర్యం ద్వారా చాలా సులభంగా తిరుపతికి రాకపోకలు సాగించగలుగుతారని, అనకాపల్లి ప్రజల దీర్ఘకాల స్వప్నం నెరవేరినందుకు డాక్టర్ సీ.ఎం. రమేష్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్న అనకాపల్లి ఎంపీ కృషి ఫలితంగానే ఈ సౌకర్యం త్వరితగతిన అందుబాటులోకి వచ్చిందన్నారు.గతంలో అనకాపల్లి రైల్వే స్టేషన్ పనులను స్వయంగా పరిశీలించిన సందర్భంలో స్థానిక ప్రయాణికులు ఈ రైలు సౌకర్యం కోరగా, అప్పుడే "తప్పక ఏర్పాటుచేస్తాను" అని డాక్టర్ సీ.ఎం. రమేష్ హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా ప్రజలు గుర్తుచేశారు. ఎంపీని ఆ మాట నేటి నుండి నెరవేరినందుకు జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు రెండో రోజు గృహ నిర్భంధం



నక్కపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర):నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత ఇరవై మూడు రోజులు గా మత్స్యకారులు చేస్తున్న శాంతి యుత రిలే నిరాహారదీక్షలు దగ్గర కు వెళ్ళనీయకుండా నిన్న ఆదివారం, ఈరోజు సోమవారం కూడా ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం లో నిర్బంధం చేసారు.మత్స్యకారులు శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్నారు, వారు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి వెళున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను ఈ విధంగా గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికం, వ్యక్తి గత స్వేచ్ఛ ను హరించడమే అవుతుంది.పోలీసులు కార్పోరేట్ సంస్థలకు తొత్తులుగా మారి, మత్స్యకారులకు అండగా నిలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్ లు తెలిపారు, గృహ నిర్బంధాలుతో ఉద్యమాలు ఆపలేరని,వెంటనే గృహనిర్బంధం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు రాజయ్య పేట వెళ్ళ కుండా పోలీసు ఆంక్షలు




నక్కపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర):నక్కపల్లి మండలం, రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత ఇరవై మూడు రోజులు గా మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు గా నిలుస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో పోలీసులు గృహ నిర్బంధం చేసారు, రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళన వద్దకు వెళ్ళడానికి కుదరదని ఆంక్షలు విధించారు, సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని ఇంటి దగ్గర నిర్బంధించారు.విషయం తెలుసుకున్న రాజయ్య పేట బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ధర్మవరం వచ్చి సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజుతో కలిసి మాట్లాడుతూ మత్స్యకారుల పోరాటానికి అండగా నిలిస్తున్న ఎం.అప్పలరాజు పై పోలీసులు ఈవిధంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం అన్నారు, ఇలాంటి రెచ్చగొట్టే చర్యలు పోలీసులు మానుకోవాలని కోరారు.ఎంతటి నిర్బంధం ఎదుర్కొని అయినా బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, పోరాట కమిటీ నాయకులు జీ. సోమేశ్వరరావు, సి. హెచ్. సోమేష్, టి. మాధవ, కాశీ రావు,బి.అప్పలరాజు,కోదండ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 52 ఫిర్యాదుల స్వీకరణ

**సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., ఆదేశాలు**




అనకాపల్లి, అక్టోబర్ 06(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మొత్తం 52 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు ? 32, కుటుంబ కలహాలు ? 5, మోసాలకు సంబంధించినవి ? 3, ఇతర విభాగాలకు చెందినవి ? 12 గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ,"ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు.ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు.'' ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావుతో పాటు ఎస్సైలు మల్లేశ్వరరావు, వెంకన్న మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సి ఈ సి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ని కలిసిన ప్రముఖులు...,

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ మేరీగా.మురళీధర్,పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి...,**




కోట అక్టోబర్ 6 (శ్రీ చక్ర) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికైన పేర్నాటి.శ్యాం ప్రసాద్ రెడ్డి ని ఎమ్మెల్సీ మేరీగా.మురళీధర్,కోట మండల అధ్యక్షుడు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని అధిష్టానం గుర్తించి సి ఈ సి సభ్యులుగా ఎంపిక చేయడంతో పిసిపి కోట మండల అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,వైసీపీ యువ నాయకుల చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు.అంతేకాకుండా గత ఎన్నో సంవత్సరాల నుండి వైసీపీ పార్టీ బలోపేతనానికి పేర్నాటి.శ్యాం ప్రసాద్ రెడ్డి అలుపెరగని పోరాటం చేయడం అందరికీ తెలిసిన విషయమేనని వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి గుర్తు చేశారు.

## ప్రతి పంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి సర్పంచులు,పంచాయతీ సెక్రటరీల శిక్షణలో పరిపాలన అధికారి త్రివిక్రమ రావు




సత్యవేడు,అక్టోబర్ 06(శ్రీచక్ర):ప్రతి పంచాయతీ సొంత స్థానిక ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు సూచించారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన స్థానిక వనరులపై సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,డిజిటల్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి త్రివిక్రమరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు.దీంతోపాటు స్థానిక ఆర్థిక వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు,దుకాణాలకు సంబంధించి లైసెన్సులు,గ్రామ పరిధిలో ఉన్న పంచాయతీకి సంబంధించిన ఆస్తుల లీజు వేలం వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన వివరించారు.అయితే చాలా పంచాయతీల్లో భవన నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అనుమతులు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.దీనిపై పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దృష్టి సారించి చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలనికోరారు.తదనంతరం స్థానిక వనరులు ఎలా పెంచుకోవాలన్న అంశంపై రిసోర్స్ పర్సన్లు హరీష్,మణికంఠ,శివయ్య వివరించారు.

## స్వచ్ఛంధ్రా అవార్డును దక్కించుకున్న ఎస్ డబ్ల్యూ గర్ల్స్ హాస్టల్...,స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందుకున్న టీ.ఉషారాణి...,



కోట అక్టోబర్ 6 (శ్రీ చక్ర): కోట మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం కు స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి అవార్డును తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతులమీదుగా కోట ఎస్ డబ్ల్యూ గర్ల్స్ హాస్టల్ హాస్టల్ వార్డెన్ టి.ఉషారాణి అందుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం తిరుపతి జిల్లా లో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద్రా అవార్డు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం విజయవాడలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రధానం చేశారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో వివిధ కేటగిరీలలో స్వచ్ఛత కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డు లను అందజేశారు.ఈ మేరకు కోట మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికలవసతిగృహానికిస్వచ్ఛతఆంధ్రఅవార్డును దక్కించుకున్నారు.

# ఎడతెరిపి లేకుండా కురిసిన అతి భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడంలో విఫలమవుతున్న టిడిపి కూటమి ప్రభుత్వం






ఎమ్మిగనూరు,అక్టోబర్,6 (శ్రీ చక్ర ):- కర్నూలు జిల్లాలోని ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలు వేసిన పత్తి, మిర్చి పంటలన్నీ పూర్తిగా తేమ శాతం ఎక్కువై పత్తి, మిర్చి పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలోని రైతులకు ఇప్పటివరకు ఏ ఒక్క రూపాయి కూడా అన్నదాతలకు పంట నష్టపరిహారం ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నదాతలు టిడిపి కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, మంత్రాలయం,పెద్దకడబూరు, కౌతాళం, కోసిగి, మండలాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన అతి భారీ వర్షాలకు చేతికి వచ్చిన పత్తి పంట అంతా చెట్లు పైనే మొలకలు రావడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయామని లబోదిబోమంటున్నారు. అదే విధంగా కురిసిన అతి భారీ వర్షాల వల్ల మిర్చి పంటలు కూడా సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో పత్తి, మిర్చి ధరలు కూడా తీవ్రంగా పతనం కావడంతో అన్నదాతలు చేసేదేమీ లేక అప్పుల బాధలు భరించలేక అన్నదాతలు ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గాను ఇప్పటివరకు రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు,మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారి9:40 ఖఓ, 10/6/2025ఠ +91 97038 60909: చేస్తున్నారు. రాబోవు పంచాయతీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు,మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గాను అన్నదాతలకు ఏ ఒక్క రూపాయి కూడా పంట నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రాబోవు ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కర్నూల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం పంపిణీ చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్ లో రైతులు తీసుకున్న బ్యాంక్ రుణాలను కూడా వెంటనే టిడిపి ప్రభుత్వం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ, ఏఐకేఎస్ జిల్లా సమితి పిలుపు మేరకు సోమప్ప సర్కిల్ నుండి తాహశీల్దార్ కార్యాలయం వరకు రాస్తారోకో చేపట్టిన అనంతరం తాహశీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున రైతు కూలీ సంఘం నాయకులతో, అన్నదాతలు, మహిళలు ధర్నా నిర్వహించి,వినతి పత్రాన్ని అందజేశారు.

## కె. కోటపాడు లో ఉచిత నేత్ర వైద్య శిబిరం





కె. కోటపాడు, అక్టోబర్ 06(శ్రీ చక్ర):కె.కోటపాడు మండల పరిధిలో రామాలయం వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సత్య సాయి సేవ సంవస్థలు అనకాపల్లి జిల్లా మరియు పూజిత ఐ క్లినిక్ కె.కోటపాడు వారి ఆధ్వర్యంలో అదేవిధంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం సహకారంతో జరిగిన ఈ శిబిరం లో కంటి రోగులు పాల్గొన్నారు.శంకర్ ఫౌండేషన్ ఒప్తమోలజిస్ట్ అర్ దుర్గ భావని 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా అందులో 30 మందికి కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు. ముగ్గురును కంటి పొరకి ఒక్కరిని కంటి నరలకి ఇద్దరకు కంటి నల్ల గుడ్డు, ఒక్కరికి చిన్న పిల్లలో ఇబ్బందులకి రెఫర్ చెయ్యడం జరిగింది. అంతే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి అప్పానాయుడు,జిల్లా ప్రెసిడెంట్ బండారు నారాయణపాత్రుడు, సమితి కన్వీనర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్జరీ కి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొనివెళ్లి ఆపరేషన్ చేసి మళ్లీ వారిని బుస్ లొ తిరిగి వారి నివాసాలకు తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో క్యాంప్ కోఆర్డినేటర్ సీహెచ్.అశ్వని కుమార్ మరియు వైద్య సిబ్బంది విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలి బైక్ రిపేర్ శిక్షణ ప్రారంభించిన మంత్రి




రామచంద్రపురం, అక్టోబర్ 6 (శ్రీచక్ర)మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్ లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్ లకు నెల రోజులపాటు ద్రాక్షారా మంలో ఇవ్వనున్న బిఎస్ 6, బిఎస్7 బైక్ రిపేర్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీ కు అనుగు ణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్ లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. మెకానిక్ ల అభ్యర్థన మేరకు మెకానిక్ ల అసోసియేషన్ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో యువతి యువకుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని ఉదహరించారు. 125 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, జ్యూట్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ శిక్షణ, గృహ ఉపకరణాల తయారీ, మగ్గం వర్క్ తదితర శిక్షణలు అందించటం ద్వారా స్త్రీల ఆర్థిక తోడ్పాటుకు ఊతం ఇస్తున్నారన్నారు. మంత్రి సత్యం మాట్లాడుతూ సంపూర్ణంగా శిక్షణ పూర్తి చేసుకున్న 78 మంది మెకానిక్ లకు సర్టిఫికెట్లతోపాటు, అధునాతన టూల్ కిట్లు ఉచితంగా అందజేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ కాలుష్యం లేకుండా మెకానిక్ లు పంచభూతాలను కాపాడా లని పిలుపునిచ్చారు. బైక్ రిపేర్ శిక్షణ నిపుణులు శివ గణేష్ మాట్లాడుతూ మెకానిక్ లకు ఓబిడి 2 స్కానింగ్ ఉపయోగపడుతుందన్నారు.కొత్త బిఎస్6 వాహనాలలో సమస్యలను గుర్తించడానికి, డేటాను చదవడానికి ఓబిడి2 స్కానర్లుళఉపయోగ పడతాయని, సెన్సార్లు, సిఎం బిఎస్6 వాహనాలలో ఉండే వివిధ సెన్సార్ల పనితీరు, వాటిని ఎలా సరి చేయాలో శిక్షణ ఇస్తామన్నారు. అధునాతన ఇంజన్ టెక్నాలజీ, సెన్సార్లు, ఉద్గార నియంత్రణ వ్యవస్థలు పై అవగాహన ఉండాలన్నారు. ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ, కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు, బలుసు శివప్రసాద్, పెంకే సాంబశివరావు, కోట తాతబ్బాయి, పలివెల ప్రకాష్, తిరుమల రావు, మెకానిక్ యూనియన్ నాయకులు పిల్లా మురళీకృష్ణ పలువురు కూటమి నాయకులు, మెకానిక్ లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన మంత్రి సుభాష్






రామచంద్రపురం, అక్టోబర్ 6( శ్రీచక్ర) రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ లను సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో పలు దఫాలు గా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్ లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని, ఈ రోజు 11 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 40 వేల 391 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారిని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలు కాని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపురం ఆర్టిసి డిపోకు స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డు. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పేపకాయల

రామచంద్రపురం , అక్టోబర్ 6 (శ్రీచక్ర )డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిధిలో గల రామచంద్రపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోకు జిల్లాస్థాయిలో మరొక అరుదైన “స్వచ్ఛ ఆంధ్ర అవార్డు” లభించింది. ఈమేరకు సోమవారం ఈ అవార్డును అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతులమీదుగా రామచంద్రపురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కోనసీమ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డి.పి.టి.ఓ) రాఘవ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కర రావుని అభినందించారు.ఈ సందర్భంలో డిపో మేనేజర్ భాస్కర రావు మాట్లాడుతూ, డిపో కార్మిక సోదరుల సమైక్య కృషి, క్రమశిక్షణ, శ్రద్ధతోనే ఈ అవార్డును సాధించగలిగాం అని పేర్కొన్నారు.అలాగే రామచంద్రపురం డిపో సిబ్బంది తోపాటు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు ఇది గర్వకారణమైన ఘనతే నాని పేర్కొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాకు అది నేర్పించింది రోహిత్ శర్మనే: దినేశ్ కార్తీక్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియాకు రోహిత్ శర్మ నేర్పించాడని కొనియాడాడు. వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన నేపథ్యంలో తన ఫేస్‌బుక్ వేదికగా మాట్లాడిన దినేశ్ కార్తీక్.. రోహిత్ సేవలను కొనియాడాడు. రోహిత్ శర్మ గొప్ప సారథి అని చెప్పుకొచ్చాడు.'రోహిత్ శర్మకు థ్యాంక్స్. మీరు వ్యూహాత్మకంగా చతురత కలిగిన అద్భుతమైన కెప్టెన్. ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. అందరిని కలుపుకుపోయారు. ఆటగాళ్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా సౌకర్యంగా ఉండేలా చేశారు. పెద్ద టోర్నీల్లో అతి ముఖ్యమైన మ్యాచ్‌ల్లో గెలవడానికి ఏమి అవసరమో ప్రస్తుత జట్టుకు నేర్పించావు. కొన్నిసార్లు మేము వెనక్కి తగ్గేవాళ్లం. కానీ



నువ్వు మాత్రం మమ్మల్ని ప్రోత్సహించేవాడివి. మరింత ముందుకు సాగి, ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని, టైటిల్ వదిలేయకూడదని చెప్పేవాడివి.పెద్ద మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకొని బ్యాటింగ్ చేశావు. మనం ఆడిన చివరి 3 పెద్ద టోర్నీల్లో భారత ఒక మ్యాచ్ మాత్రమే ఓడింది. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ముందుకు సాగాం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మాత్రమే ఓడాం. అదే జోరు ఇప్పుడూ కూడా చూస్తున్నాం. ఇటీవల యువ జట్టు ఆసియా కప్ గెలిచింది. ఆ స్ఫూర్తి మీరు అందించినదే. కెప్టెన్‌గా మీరు బాధ్యతలు చేపట్టినప్పటి కంటే జట్టును మెరుగైన స్థానంలో ఉంచారు. అది గొప్ప నాయకుడి లక్షణం.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.అక్టోబర్ 19 నుంచి టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభం కానుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం భారత్ అక్కడికి వెళ్లనుంది. నవంబర్ 8 వరకు కొనసాగే ఈ పర్యటనలో ముందుగా వన్డేలు.. ఆ తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన జట్లను భారత సెలెక్టర్లు ప్రకటించారు.టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు. ఆసియా కప్ 2025లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన తిలక్ వర్మ.. టీ20లకే పరిమితమయ్యాడు.

## రోహిత్ కెప్టెన్సీపై వేటు.. అభిమానులకు హెచ్చరిక: సునీల్ గవాస్కర్


వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్టులు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది.కోహ్లీ, రోహిత్ నిబద్ధత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్ధంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వారు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## అతను గంభీర్ గారి తాలుకా.. అందుకే భారత జట్టులో చోటు: క్రిష్ శ్రీకాంత్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. తమకు నచ్చిన ఆటగాళ్లనే భారత జట్టులోకి తీసుకుంటున్నాడని ఆరోపించాడు. ముఖ్యంగా యువ పేసర్ హర్షిత్ రాణాను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడాన్ని తప్పుబట్టాడు. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే భారత జట్లను సెలెక్టర్లు గత శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటన కోసం ఎంపిక చేసిన వన్డే జట్టులో భారత సెలెక్టర్లు సంచలన మార్పులు చేశారు.టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్



కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు.టీ20లతో పాటు వన్డే ఫార్మాట్‌కు కూడా హర్షిత్ రాణాను సెలెక్టర్లు ఎంపిక చేయడం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. కేకేఆర్ ప్లేయర్‌గా హర్షిత్ రాణా.. గంభీర్‌కు ప్రియ శిష్యుడని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. టీ20ల్లో అదరగొడుతున్న అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని, హర్షిత్ రాణాను ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.జట్టు సెలెక్షన్‌పై మాట్లాడిన కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా.. గంభీర్ తాలుకా కావడంతోనే భారత జట్టులో చోటు దక్కించుకుంటున్నాడని ఆరోపించాడు. 'భారత జట్టులో హర్షిత్ రాణా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. అతను శాశ్వత ప్లేయర్‌గా మారిపోయాడు. ఎందుకంటే అతను గౌతమ్ గంభీర్‌కు ప్రియమైన శిష్యుడు. అందుకే అతనికి గంభీర్ ప్రాధాన్యం ఇస్తున్నాడు. భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తర్వాత హర్షిత్ రాణా పేరే ఉంటుంది.'అని క్రిష్ శ్రీకాంత్ పేర్కొన్నాడు.శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత టీ20 జట్టు:సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, వరుణ్ చక్రవర్తీ, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

## గుకేశ్ కింగ్ పావును జనంలోకి విసిరేసిన నకమురా.



టెక్సాస్: అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన చెస్ టోర్నమెంట్‌లో ఓ విభిన్న ఘటన చోటుచేసుకున్నది. అమెరికా టీమ్ ప్లేయర్ హికారు నకమురా మ్యాచ్ గెలిచిన తర్వాత చెస్ వరల్డ్ చాంపియన్ డి గుకేశ్‌కు చెందిన కింగ్ పావును తీసుకుని జనంలోకి విసిరేశాడు. ఈ ఘటన పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. గుకేశ్‌కు చెక్ పెట్టిన తర్వాత నకమురా ఆ ఆనందంలో ప్రత్యర్థి కింగ్ పావును తీసుకుని ప్రేక్షకుల్లోకి విసిరేశాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ వ్లాదిమిర్ క్రామ్నిక్ ఈ ఘటనను సోషల్ మీడియాలో ఖండించారు. అయితే మ్యాచ్ ముగిశాక కింగ్ పావును జనంలోకి విసిరేయాలని టోర్నీ నిర్వాహకులు ప్లాన్ చేసినట్లు తెలిసింది.కేవలం ఎంటర్‌టైన్మెంట్ కోసమే ఆ స్టంట్ చేసినట్లు చెబుతున్నారు. షో చేయడానికి అలా కింగ్ పావును విసిరేశామని, దీంట్లో అమర్యాదగా ప్రవర్తించినట్లు ఏమీ లేదని చెస్ నిపుణుడు లెవీ రోజ్మాన్ తెలిపారు. నకమురా కూడా తన యూట్యూబ్ ఛానల్‌లోఈ ఘటనపై స్పందించారు. చాన్నాళ్లుగా చెస్ ఆడుతున్నామని, సెలబ్రేషన్స్ దీనిలో భాగమే అని, చదరంగం ఆడడం అంటే అదో ఒంటరి జాబ్ లాంటిందని, భారతీయ ఆటగాళ్లు కూడా ఎంజాయ్ చేశారని నకమురా తెలిపారు.

## పాకిస్థాన్ మార్క్ ఫీల్డింగ్.. ఒక క్యాచ్ కోసం ఇద్దరు ఆటగాళ్ల గొడవ!





మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీ పాకిస్థాన్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఆ జట్టు దారుణంగా విఫలమవుతోంది. పురుషులైనా.. మహిళలైనా పాకిస్థాన్ ఫీల్డింగ్ అనగానే వార్ని సిగ్నేచర్ విన్యాసాలు మదిలో మెదులుతాయి. ఒక క్యాచ్ కోసం ఇద్దరు ఆటగాళ్లు ఢీ కొట్టుకోవడం.. బంతిని బౌండరీ లైన్‌లోకి తన్నడం.. ఇద్దరు ప్లేయర్లు కలిసి క్యాచ్ వదిలేయడం వంటి ఫీల్డింగ్ విన్యాసాలకు పాకిస్థాన్ పెట్టింది పేరు.తాజాగా భారత్‌తో ఆదివారం జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లోనూ ఈ తరహా ఘటన చోటు చేసుకుంది. భారత హిట్టర్ రిచా ఘోష్ ఇచ్చిన ఓ సునాయస క్యాచ్‌ను పాకిస్థాన్ వికెట్ కీపర్ సిద్రా నవాజ్, నటాలియ పర్వాయిజ్ నేలపాలు చేశారు. దయానా బైగ్ వేసిన ఆఖరి ఓవర్ మూడో బంతిని రిచా ఘోష్ భారీ షాట్ ఆడే ప్రయత్నం చేసింది. కానీ మిస్‌టైమ్ అయిన బంతి గాల్లోకి లేవగా.. వికెట్ కీపర్ దయానా బైగ్ నా క్యాచ్ అని అరుస్తూ పరుగెత్తింది.మరోవైపు బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న నటాలియ పర్వాయిజ్ కూడా ఈ క్యాచ్ కోసం ప్రయత్నించింది. అయితే ఈ ఇద్దరూ ఢీ కొట్టుకొని క్యాచ్‌ను నేలపాలు చేశారు. అదృష్టవశాత్తు ఇద్దరికి పెద్ద గాయాలు కాలేదు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పాకిస్థాన్ ఫీల్డింగ్‌పై నెటిజన్లు సిగ్నేచర్ ఫీల్డింగ్ అంటూ సెటైర్లు పేల్చారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకే కుప్పకూలింది. ప్రతికా రావల్(31), హర్లీన్ డియోల్(46), జెమీమా రోడ్రిగ్స్(32), రిచా ఘోష్(35 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. స్మృతి మంధాన(23), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(19) తీవ్రంగా నిరాశపర్చారు. పాకిస్థాన్ బౌలర్లలో దయానా బైగ్(4/69) నాలుగు వికెట్లు తీయగా.. సదియా ఇక్బాల్, ఫాతిమా సనా రెండేసి వికెట్లు పడగొట్టారు. రమీన్ షమీమ్, నష్రా సంధు చెరో వికెట్ తీసారు.అనంతరం పాకిస్థాన్ 159 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సిద్రా అమిన్(81) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్(3/20), దీప్తి శర్మ(3/45) మూడేసి వికెట్లు తీయగా.. స్నేహ్ రాణా(2/38) రెండు వికెట్లు పడగొట్టింది.

## వారి వల్లే ఈ ఓటమి: పాక్ కెప్టెన్

ఐసీసీ మహిళా ప్రపంచ కప్ 2025లో ఉమెన్ ఇన్ బ్లూ చేతిలో 88 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైన తర్వాత పాక్ కెప్టెన్ ఫాతిమా సనా తమ జట్టు చేసిన పొరపాట్లను అంగీకరించింది. ముఖ్యంగా బౌలింగ్, బ్యాటింగ్‌లలో చేసిన తప్పిదాల వల్లే మ్యాచ్ చేజారిందని అభిప్రాయపడింది. భారత బ్యాటర్లను కట్టడి చేయలేకపోవడంపై ఫాతిమా సనా ప్రధానంగా దృష్టి సారించింది. "ఆరంభంలో, అంటే పవర్‌ప్లేలో మేం చాలా ఎక్కువ పరుగులు ఇచ్చేశాం. అలాగే, డెత్ ఓవర్లలో కూడా కొన్ని అదనపు పరుగులు పోగొట్టుకున్నాం. ఈ అదనపు పరుగులే భారత్ స్కోరు పెరగడానికి కారణమయ్యాయి" అని పాకిస్థాన్ కెప్టెన్ పేర్కొంది.తన సహచర బౌలర్ దయానా బేగ్ బౌలింగ్ ప్రదర్శన గురించి మాట్లాడుతూ.. "నేను బౌలింగ్ చేస్తున్నప్పుడు పిచ్ సీమ్ అవుతున్నట్లు అనిపించింది. కానీ దయానా (దయానా బేగ్) సీమ్, స్వింగ్‌ల మధ్య కొంచెం గందరగోళానికి గురైంది. అందుకే నేను ఆమెకు పదేపదే సూచనలు ఇచ్చాను. తదుపరి మ్యాచ్‌లో ఆమె తప్పకుండా మెరుగవుతుందని అనుకుంటున్నాను" అని ఫాతిమా సనా నమ్మకం వ్యక్తం చేసింది.భారత్ నిర్దేశించిన 248 పరుగుల లక్ష్యంపై ఫాతిమా స్పందిస్తూ, "మేము భారత్‌ను 200 పరుగులలోపు కట్టడి చేయగలిగితే, అది మాకు మంచి స్కోర్ అయ్యేది. అయితే దాన్ని చేయలేకపోయాం" అని నిరాశ వ్యక్తం చేసింది.ఛేదనలో తమ వ్యూహం గురించి మాట్లాడుతూ, "మా నేటి టాప్-5 బ్యాటింగ్ లైనప్ ప్యూర్ బ్యాటర్లతో కూడుకున్నది. కాబట్టి వారు బ్యాటింగ్‌లో తప్పకుండా ముందుకు వచ్చి రాణించాలి. మెరుగైన ఫలితాల కోసం దీర్ఘ భాగస్వామ్యాలు నిర్మించడం చాలా ముఖ్యం. క్రీజ్‌లో నిలబడి, పరిస్థితులను అంచనా వేస్తూ, దానికి తగ్గట్టుగా ఆడటం నేర్చుకోవాలి" అని తన బ్యాటర్లకు సూచించింది.భారత్‌తో మ్యాచ్‌లో 81 పరుగులు చేసిన సిద్రా అమిన్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ఫాతిమా, "ఆమె మా జట్టులో కీలకమైన ప్లేయర్, చాలా కష్టపడుతుంది. అల్లా సహాయంతో తను రాబోయే మ్యాచ్‌లలో మరింత మెరుగైన ప్రదర్శన చేస్తుందని ఆశిస్తున్నాను." అని తన నమ్మకాన్ని తెలియజేసింది. టోర్నమెంట్‌లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నందున, జట్టు ఆటగాళ్లు మరింతగా తమను తాము నిరూపించుకోవాలని ఆమె సూచించింది.ఐసీసీ మహిళా ప్రపంచ కప్ 2025లో భారత జట్టు దాయాది పాకిస్థాన్ ను మరోసారి చిత్తుగా ఓడించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఆరో మ్యాచ్‌లో 88 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది వరుసగా రెండో విజయం కాగా.. పాకిస్థాన్‌కు రెండో ఓటమి కావడం గమనార్హం. వన్డే ఫార్మాట్‌లో పాకిస్థాన్‌పై భారత్ తరచూ గెలుపొందుతూనే ఉంది. ఇప్పటివరకు జరిగిన 12 వన్డేల్లోనూ టీమిండియాదే పైచేయి కావడం విశేషం.

# టైం లేదా.. వ్యాయామం చేయలేకపోతున్నారా.. అయితే నిల్చున్నా చాలు!

వ్యాయామ ప్రాధాన్య ప్రతి ఒక్కరికి తెలిసే ఉంటుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. ఉదయం లేదా సాయంత్రం చెమట పట్టేంత వరకు వ్యాయామం చేయాలని చాలా మంది సూచిస్తుంటారు. దీని వల్ల ఒంట్లోని కేలరీలు బర్న్ అవుతాయి. అయితే కేవలం నిల్చుని వ్యాయామం చేయడం గురించి మీరెప్పుడైనా విన్నారా.. నిలబడి చెమటలు కక్కారా.. నిలబడటం వల్ల కూడా అనేక లాభాలు ఉన్నాయని అంటున్నారు వైద్యులు. నిలబడితే కొవ్వు కరుగుతుంది మీరు కూర్చున్నప్పుడు, మీ శరీరం యొక్క జీవక్రియ మందగిస్తుంది. దీనికి విరుద్ధంగా, కేవలం నిలబడి మీ ఒంట్లోని అనవసర కొవ్వును కరిగించుకోవచ్చు. మీరు నిలబడి ఉన్నప్పుడు, మీ శరీరం కొవ్వును కరిగిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.



మీరు కూర్చున్నప్పుడు కొవ్వు పేరుకుపోతుంది. కొవ్వు కరిగి పోవడానికి కారణం అయ్యే కండరాల రక్తనాళాల్లోని ఎంజైవ్‌లు నిలబడని??గంటల్లోనే ఆపివేయబడతాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాధులను నివారిస్తుంది యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, నిలబడి ఉండటం వల్ల కొలెస్ట్రాల్ కరుగుతుంది. రక్తంలో చక్కెర మరియు కొవ్వు స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. 800 మంది పాల్గొన్న అధ్యయనంలో, ప్రతి రోజూ రెండు అదనపు గంటలు నిలబడటం ద్వారా, పాల్గొనేవారు వారి రక్తంలో చక్కెర స్థాయిలను 2 శాతం మరియు కొవ్వు స్థాయిలను 11 శాతం తగ్గించినట్లు గుర్తించారు. నిలబడితేనే కేలరీలు కరిగిపోతాయా? నిలబడటం చాలా సింపుల్ పని. చాలా సులభంగా చేసే పని. ఈజీగా చేసే పని వల్ల కేలరీలు ఎలా కరిగిపోతాయి అనే డౌట్ రావడం సాధారణమే. మీకూ ఆ అనుమానం వచ్చిందంటే.. ఒకసారి నిలబడి చూడండి. కొద్ది సేపు అదే పొజిషన్ లో ఉండండి. కాసేపయ్యాక కాళ్లు నొప్పి పెడతాయి. కాళ్లు, పొత్తి కడుపు, తొడ కండరాలు వ్యాయామం చేస్తున్న భావన కలుగుతుంది. కూర్చోవడం కంటే కూడా నిల్చోవడం వల్ల కేలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. స్టాండింగ్ లబ వాకింగ్ నిలబడితేనే కేలరీలు ఖర్చు అవుతాయనుకుంటే ఇక నడక ఏమవసరం లేదని.. వాకింగ్ ను మానేసి ఒకే చోట నిలబడతామని అనుకోవడం తప్పే అవుతుంది. కూర్చోవడం కంటే నిలబడటం మంచి అలవాటు అయినప్పటికీ, నిలబడటం కంటే నడక మరింత మంచిదని గుర్తించాలి. సగటు వయోజన వ్యక్తికి, కూర్చున్నప్పుడు ఒక గంటలో నిలబడి 190 కేలరీలు బర్న్ చేస్తుంది మరియు కొవ్వు నిల్వకు కూడా దోహదపడుతుంది. మరోవైపు, నడక ఒకే సమయంలో 320 కేలరీలు వరకు బర్న్ చేయవచ్చు. అయితే, మీకు నడక ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సమయంలో నిల్చోవడం ఉత్తమం. మీరు మీ సీటు నుండి ఎన్ని సార్లు లేస్తారు? మీరు కూర్చోవాల్సిన పనిని కలిగి ఉన్నట్లయితే, కూర్చున్న ప్రతి 30 నిమిషాలకు, మీరు తప్పనిసరిగా 10 నిమిషాలు నిలబడాలని సిఫార్సు చేస్తున్నారు వైద్యులు. కాబట్టి, మీకు ఎనిమిది గంటల షిఫ్ట్ ఉందని అనుకుంటే.. దానికి మీరు ప్రతి రోజూ 16 సార్లు నిలబడాల్సి ఉంటుంది. దీని ఆరోగ్యకరమైనదని వైద్యులు చెబుతున్నారు. మరేం చేయాలి? × మీ కార్యాలయంలో స్టాండింగ్ డెస్క్ కోసం చూడండి మరియు మీ షిఫ్ట్‌లో కనీసం రెండు గంటలు నిలబడి పని చేయండి. × నడవండి మరియు మాట్లాడండి. మీరు కాన్ఫరెన్స్ కాల్స్‌లో ఉన్నట్లయితే, హెడ్ సెట్ ని తీసుకొని నిలబడి మాట్లాడండి. మీరు కాల్ తీసుకునేటప్పుడు చుట్టూ తిరుగుతుంటే ఇంకా మంచిది.ఇది చెడ్డ ఆలోచనగా అనిపించినప్పటికీ, మనస్సు వేరే చోట ఉన్నప్పుడు మీ శరీరం మరింత మండేలా అది మీకు మరింత నిలబడాలని గుర్తు చేస్తుంది. మీకు సమయం లేకపోతే ఇలా వ్యాయామం చేయండి 1. నడక లేదా సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వండి మీ పని లేదా పాఠశాల దూరంగా ఉంటే మరియు మీరు ప్రజా రవాణాలో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం ఉన్నట్లయితే మీరు నడవడానికి లేదా సైకిల్ తొక్కే అవకాశం చాలా అరుదుగా ఉంటుందని మీరు భావించవచ్చు. మీరు ఉదయం పూట అలా చేయలేక పోయినప్పటికీ, మీరు మొత్తం మార్గంలో నడవలేకపోయినా, మీ ఇంటికి వెళ్లే కొంత భాగాన్ని నడవడానికి కనీసం రోజుకు ఒక్కసారైనా ప్రయత్నించండి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌తో నడకను కలపడం ద్వారా మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా తీసుకోకుండానే వ్యాయామాన్ని మీ దినచర్యలోకి తీసుకురావచ్చు.

# కండ్లు మసకబారుతున్నాయా? అయితే ఈ వ్యాధి కావచ్చు..!



గత కొన్ని దశాబ్దాలుగా డయాబెటెస్ వ్యాధి చాప కింది నీరులా మనల్ని చుట్టేస్తున్నది. రక్తంలోని చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా పెరిగిపోతూ ఇబ్బంది పెట్టే ఈ సమస్య వల్ల.. శరీరంలోని వివిధ అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇన్సులిన్ తక్కువగా విడుదలవడం.. తద్వారా రక్తంలోని చక్కెర స్థాయిలు అలాగే పెరిగిపోతూ ఉండడం ఈ సమస్యకు ముఖ్య కారణమని వైద్యులు చెప్తున్నారు. ఒకసారి షుగర్ కనిపిస్తే దాన్ని పూర్తిగా తగ్గించే మార్గం లేదు. అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిని మార్చుకోవడం మాత్రం చేయాల్సి ఉంటుంది.డయాబెటిస్ సమస్య ఉన్నవారిలో కంటి చూపు మందగించే అవకాశాలు ఉంటాయి. కొన్నికొన్నిసార్లు వివిధ వస్తువుల రూపాలను కనిపెట్టడం కూడా చేయలేకపోతారు. మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అందుకని చక్కెర వ్యాధితో బాధపడుతున్న మహిళలు.. వారి కండ్లపై కన్నేసి ఉంచడం చాలా అవసరం. డయాబెటిస్1, టైప్-2 కలిగిఉన్న దాదాపు 25 శాతం మందిలో రక్తంలో అధిక చక్కెరల స్థాయితో పాటు కంటి సమస్యలు కనిపిస్తాయి. రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించలేకపోవడంతో అది కంటి వెనుక ఉండే సన్నటి రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది. తద్వారా కంటి చూపు పూర్తిగా పోయే అవకాశాలు ఉంటాయి. అందుకని డయాబెటిస్ ఉన్నవారు కంటిపై ఎక్కువ శ్రద్ధ చూపడం అవసరం.డయాబెటిస్ ఉన్నవారికి డయాబెటిక్ రెటినోపతి కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. డయాబెటిక్ రెటినోపతి కారణంగా డయాబెటిక్ మాక్యులర్ ఎడీమా, కంటిశుక్లం, గ్లాకోమా వంటి కంటి సమస్యలు వస్తాయి. డయాబెటిక్ మాక్యులర్ ఎడీమా, డయాబెటిక్ రెటినోపతి అనేవి డయాబెటిస్ ఉన్నవారిలో అంధత్వానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. కొందరిలో కంటి చూపు సమస్యలు పైకి కనిపించవచ్చు. మరికొందరిలో కనిపించవు. అలా కనిపించనంత మాత్రాని డయాబెటిస్ వ్యాధి కంటిపై ఎలాంటి ప్రభావం చూపదని అనుకోవద్దు.డయాబెటిక్ ఐ ఉన్నవారిలో సాధారణంగా.. చూపు మసక బారటం, రంగులను గుర్తించడంలో ఇబ్బంది, చూపుపై చుక్కలు, తీగలు వేలాడుతున్న అనుభూతి కలగడం, తక్కువ వెలుతురులో చూడటం ఇబ్బందికరంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సమస్యలు కనిపించగానే వెంటనే కంటి వైద్యుడ్ని సంప్రదించి చికిత్స తీసుకోవడం అవసరం అని గుర్తించాలి. లేనట్లయితే, కంటి సమస్యలు మరింత ఎక్కువై కంటి చూపు పోయే ప్రమాదం ఉంటుంది.

డయాబెటిక్ ఐ ఎవరిలో ఎక్కువ..రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించలేకపోవడం వల్ల అది కండ్లను ప్రభావితం చేస్తుంది. ఎక్కువ కాలం మధుమేహం ఉన్న వ్యక్తులు, డయాబెటిస్ లక్షణాలు ఉన్న గర్భిణీలు, దీర్ఘకాలంపాటు రక్తంలో గ్లూకోజ్‌ను అదుపుచేయని వారు, రక్తంలో అధిక కొలెస్ట్రాల్ కలిగి ఉన్నవారు, అధిక రక్తపోటు ఉన్నవారిలో డయాబెటిక్ ఐ కనిపిస్తుంది. అలాగే, సిగరెట్ స్మోకింగ్ చేసేవారిలో, ఊబకాయులు కూడా డయాబెటిక్ ఐ కి గురయ్యే ప్రమాదం ఉన్నది. ఇది మన జీవన నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది. మధుమేహులు తప్పనిసరిగా రక్తంలో చక్కెరల స్థాయిలను నియంత్రించేలా చూసుకోవడం అవసరం.డయాబెటిక్ ఐ నిరోధనం ఎలా..? డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు రెగ్యులర్‌గా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి వైద్యుడిని కలిసి ఏడాదికోసారి కంటి పూర్తి చెకప్ చేయించుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవాలి. డయాబెటిక్ ఐ ని తొలి దశలోనే గుర్తించడం ద్వారా తగిన మందుల వాడకంతో అదుపులో పెట్టుకోవచ్చు.కంటి వైద్యుడ్ని సంప్రదిస్తూనే కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు చేర్పులు చేసుకుంటూ ఉండాలి. తరచుగా బ్లడ్ గ్లూకోజ్ పరీక్షలు చేయించుకుంటూ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టుకోవాలి. తంబాకు తినడం, సిగరెడ్, బీడీ తాగడం మానుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి. ఏటా ఒక్కసారైనా పూర్తి కంటి పరీక్ష చేయించుకోవాలి. ఆకుపచ్చ కూరగాయలు, ఆకుకూరలు, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి.క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపులో పెట్టుకోవడం ద్వారా మధుమేహం ఉన్నవారు కంటి సమస్యలను దూరం చేసుకోవచ్చు.

# పెరుగుతో కలిపి తినకూడని పదార్థాలు ఏవి? ఎందుకు?

। మనలో పెరుగంటే ఇష్టం లేనిది ఎవరికి? భోజనం ముగించే ముందు పెరుగన్నం కలుపుకుని తినడం తెలుగిళ్లల్లో సర్వ సాధారణం. కొందరు పెరుగును ఊరికే తింటుంటారు. లేదా లస్సీ రూపంలో, మజ్జిగ రూపంలో తీసుకుంటారు. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మన జీర్ణశక్తిని మెరుగుపర్చి ఉష్ణాన్ని తగ్గిస్తాయి. అందుకే పెరుగు తింటే కడుపు చల్లగా ఉంటుంది అంటారు. అయినా పెరుగుతో కలిపి తినగూడని పదార్థాలు కొన్ని ఉన్నాయి.చాలామందికి పెరుగన్నంలో ఉల్లిగడ్డ ముక్కలను కలిపి తినడం అలవాటు ఉంటుంది. ఇలా పెరుగులో ఉల్లిపాయ ముక్కలు నంజుకుంటే టేస్ట్ ఎంత బాగుంటుందో.. ఆరోగ్యానికి డేంజర్ కూడా అంతే ఉంటుంది. అదేంటి అనుకుంటున్నారా? ఆయుర్వేదంలో దీనికి కారణం కూడా ఉంటుంది. అదేంటంటే.. పెరుగు శరీరంలో చల్లదనం పెంచుతుంది. అదే ఉల్లిగడ్డతో వేడి పెరుగుతుంది. కాబట్టి ఈ



రెండింటినీ కలిపి తింటే అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. దద్దుర్లు, తామర, సోరియాసిస్, గ్యాస్ట్రిక్, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.పెరుగు తిన్న వెంటనే మినపపప్పుతో చేసిన, నూనెలో దేవిన లేదా వెన్న, నెయ్యి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవద్దు. దీనివల్ల జీర్ణక్రియ మందగించి బద్ధకం కలుగుతుంది.పెరుగు, చేపలు కలిపి తినగూడదనేది పెద్దలు చెప్పిన మరో మంచిమాట. దీనికీ కారణం లేకపోలేదు. మాంసకృత్తులు అధికంగా ఉండే రెండు రకాల పదార్థాలు ఒకేసారి తినరాదని ఆయుర్వేదం చెప్తున్నది. ఈ రెండూ అధిక ప్రొటీన్లు కలిగినవే. కలిపి తింటే అజీర్ణంతోపాటు చర్మ సమస్యలు వస్తాయి.పెరుగుతో పాటు పాలను కలిపి కూడా తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అదేంటి మీకేమైనా పిచ్చా? పాల నుంచే పెరుగు వస్తుంది కదా.. రెండింటినీ కలిపి తింటే ఏమవుతుందని కోపమొస్తుంది కదూ.. కానీ ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. ఎందుకంటే.. పెరుగు పులిసింది.. కానీ పాలీ పులియనవి.. కాబట్టి ఈ రెండింటినీ ఏకకాలంలో తీసుకుంటే.. ఎసిడిటీ, అతిసారం, కడుపునొప్పి, అజీర్తి వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.ఇక చివరగా మామిడి పండుతో పెరుగు తీసుకోవడం. ఇది వినడానికి, తినడానికి బాగుంటుంది.

# చీమలు, చెద పురుగులతో ఐస్‌క్రీమ్‌లు, పచ్చళ్లు.. మరెన్నో వెరైటీలు.. తింటే ఎన్నో లాభాలు !!


। పండించేవాళ్లు తక్కువ అవుతున్నారు. తినేవారి సంఖ్య పెరుగుతున్నది. వెరసి, ఆహారపు కొరత మనల్ని వెంటాడనున్నది. దీనికి ప్రత్యామ్నాయం ఏమిటి? తక్షణ సమాధానం.. కీటకాలే. కొందరు పాక నిపుణులు మన పూర్వీకులు ఆస్వాదించిన క్రిమి భోజనాన్ని వెలుగులోకి తెస్తున్నారు. కీటకాలతో కూరలు వండటం ఎలా? పచ్చళు పెట్టుకోవడం ఎలా? అంటూ కొత్త ప్రాజెక్టులు రూపొందిస్తున్నారు.నాలుగైదు దశాబ్దాల క్రితం.. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగినవారు కచ్చితంగా ఉసిళ్ల వేపుడు తినే ఉంటారు. నేటికీ ఏజెన్సీ జిల్లాల్లోని కోయ, గోండు, కొండరెడ్లు, సుగాలి, కోలం, నాయక్‌పోడ్, అంధ్ వంటి గిరిజన-ఆదివాసీ తెగలు చీమల్ని ఆహారంగా తింటాయి. జార్ఖండ్‌లోని కోడా ఆదివాసీలైతే ఆరేడు తరాలనుంచీ బెమౌట్ చీమలను ఆనందంగా ఆరగిస్తున్నారు. నిజానికి, చీమలు ఎంతో బలవర్ధకమైన ఆహారమని అంటున్నారు బెంగళూరుకు చెందిన తన్నా వోహ్రా. కీటకాల వంటకంపై తన బృందంతో కలిసి అధ్యయనం జరుపుతున్నారు తన్నా.రెండు



వేలకుపైగా..కీటకాలను తినే అలవాటు తరాల నుంచీ ఉంది. ప్రజల్లో ఆధునికత పెరిగేకొద్దీ కొన్నికొన్ని ఆహారాలు, అలవాట్లు దూరం అవుతున్నాయి. తేనెటీగలు, కందిరీగలు, చీమలు, మిడతలు, ఉప్పు మిడతలు, తూనీగలు, చెద పురుగులు వంటివాటిని ఒకప్పుడు లొట్టలేసుకొని తినేవారట. మన పూర్వీకుల మెనూలో రెండు వేలకుపైగా కీటకాలుండేవి. ప్రస్తుతం, ఆ సంఖ్య ఐదొందలకు పడిపోయింది. ఒడిశాలోని కొన్ని జిల్లాల్లో ఖర్జూర పురుగుల లార్వా నుంచి అద్భుతమైన వంటకాన్ని చేస్తారు. అస్సాంలో ఎర్రచీమల లార్వాతోనూ పచ్చళ్లు పెడతారు. మన దేశంలో దాదాపు 10 రాష్ట్రాలలో 300 పైచిలుకు కీటకాలను ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. వారిలో ఎక్కువమంది గిరిజన బిడ్డలే.ఇవీ ప్రయోజనాలుచీమలు, ఇతర తినగలిగే కీటకాల వంటల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటారు నిపుణులు. బస్తర్ ఆదివాసీలు వండుకొనే చీమల చట్నీలో, ఈత పురుగుల కూరలో పోషక విలువలు అపారం. వర్షాకాలంలో వచ్చే రోగాలను తట్టుకోవడానికి ఈ బలవర్ధక ఆహారం ఉపయోగపడుతుంది. ఛత్తీస్‌గఢ్ ఆదివాసీలు ఆరగించే 'చాప్ డా' అనే చీమల చట్నీ రోగ నిరోధక శక్తిని పెంచుతుందట. దీన్ని కార్పొరేట్ కంపెనీలు మార్కెట్‌లో అమ్ముతూ లాభాలు ఆర్జిస్తున్నాయి. చీమల పచ్చడి జ్వరం, జలుబు లాంటి అస్వస్థతలకు చక్కని మందులానూ పనిచేస్తుంది. ఎర్రచీమల్లో ఔషధ గుణాలు కలిగిన ఫార్మిక్ యాసిడ్, ప్రొటీన్లు, క్యాల్షియం ఉండటం వల్ల మలేరియా, కామెర్ల చికిత్సలో దీన్ని జోడిస్తారు. అయితే 'మిగతా కీటకాలతో పాటు చీమలలోనూ మానవ శరీరానికి హాని కలిగించే పదార్థం ఏదైనా ఉందా? అనే కోణంలోనూ పరిశోధన చేయాల్సి అవసరం ఉంది' అంటున్నారు తన్నా వోహ్రా. ఆ వైపుగానూ అధ్యయనానికి ఆమె సిద్ధం అవుతున్నారు. త్వరలోనే, ఇంకో సంచలన వార్త వింటామన్న మాటే!టకాలను తినండి : ఐరాసఅధిక ప్రొటీన్ కలిగిలి కీటకాలను ఐక్య రాజ్య సమితి కూడా సిఫారసు చేస్తున్నది. ఈ నిర్ణయానికి కారణం ముంచుకొస్తున్న ఆహార కొరతే. ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం.. మనం నిరుపయోగంగా భావించే కీటకాలే ఆహార సంక్షోభం నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించబోతున్నాయి. 2023 చివరి నాటికి తినదగిన కీటకాల ప్రపంచ మార్కెట్ 2 బిలియన్ డాలర్లకు చేరుకోనుందని అంచనా. కీటకాలతో రకరకాల వంటకాలను వండి వడ్డిస్తున్నారు చేయి తిరిగిన షెఫ్‌లు. మావెరిక్ అనే వంట నిపుణుడు అయితే, బతికున్న చీమలతో రుచికరమైన ఐస్‌క్రీమ్ తయారు చేస్తాడు. అమెరికాలో ఉప్పు మిడతల ప్రొటీన్ బార్‌లు చాలా పాపులర్. బొద్దింకల పాలతో చేసిన ఆహారాలు కూడా కొన్ని దేశాల్లో ప్రత్యేకం.

# మనసులోని మాటలు వినేవారుంటే ఆనందం రెట్టింపు

ఇతరులతో పంచుకొంటే ఆనందం రెట్టింపు అవుతుంది. మనసులోని బాధను చెప్పుకొంటే సగానికి సగం తగ్గిపోతుంది. కాకపోతే, ఆ ఆనంద విషాదాలను ఓపిగ్గా, శ్రద్ధగా వినేందుకు ఓ శ్రోత దొరకాలి. అప్పుడే, మెదడు ఆరోగ్యం బాగుంటుందని తాజా అధ్యయనం నిర్ధారిస్తున్నది. యుక్త వయసు నుంచి వృద్ధాప్యం వరకూ.. అన్ని దశల్లోనూ ఊకొట్టేవాళ్లు దొరకడం అదృష్టమే. ఇంటర్నేషనల్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ నివేదికలో ఈ




ప్రస్తావన ఉంది. అందువల్ల, కుటుంబ సభ్యులు ఏ విషయం గురించి అయినా మాట్లాడుతున్నప్పుడు, మిగిలిన వారు శ్రద్ధగా ఆలకించాలని సలహా ఇస్తున్నారు. ఎన్‌వైయూ గ్రాస్‌మన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లోని న్యూరాలజీ ప్రొఫెసర్ జోయల్ శాలినాస్. దీనివల్ల వయసుతోపాటు వచ్చే అల్జీమర్స్‌నూ నివారించవచ్చుట.

# మీకు పల్లీలు తినే అలవాటు ఉందా? అయితే మీరు లక్కీ.. ఎందుకంటే..

తినే అలవాటు ఉందా? అయితే, రోజూ కొద్ది మోతాదులో తింటే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. పల్లీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ వ్యాధులు వచ్చే ఆస్కారం చాలా తక్కువని పరిశోధనల్లో తేలింది.అయితే, రోజూ సగటున ఎన్ని పల్లీలు తినాలి? అంటే, ఏ సమయంలోనైనా ఫర్వాలేదు కానీ.. 4-5 వేరు శెనగలు అంటే.. పది గింజల వరకే తినాలట. దీని వల్ల కెమికల్ స్ట్రోక్/కార్డియో వాస్క్యులర్ సమస్య దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు జపాన్‌లోని ఒసాకా యూనివర్సిటీకి చెందిన పరిశోధన బృందం సభ్యులు. పల్లీల్లో గుండెకు మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, మినరల్స్, విటమిన్స్ వంటివి మంచి చేస్తాయి. అలాగే అధిక రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతాయని కూడా జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.







# డ్రాగన్ హీరో.. ఇలాంటి రిస్క్ అవసరమా..?



యూత్ పల్స్ పట్టి సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ డైరెక్టర్ గా హీరోగా సత్తా చాటుతున్నాడు కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథ్. లవ్ టుడే తో సూపర్ సక్సెస్ అందుకున్న అతను ఈ ఇయర్ డ్రాగన్ సినిమాతో మరో సూపర్ హిట్ కొట్టాడు. ప్రస్తుతం అతను రెండు క్రేజీ సినిమాలు చేశాడు. అందులో ఒకటి విఘ్నేష్ శివన్ డైరెక్షన్ లో వస్తున్న ఎల్.ఐ.కె కాగా.. మరో సినిమా డ్యూడ్. ఈ సినిమాను కీర్తీశ్వరన్ డైరెక్ట్ చేశాడు. దీపావళి కానుకగా డ్యూడ్.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన డ్యూడ్ సినిమాలో ప్రేమలు బ్యూటీ మమితా బైజు హీరోయిన్ గా నటించింది. ఐతే డ్యూడ్, ఒఎఐ రెండు సినిమాలు ఒకే రోజు రిలీజ్ అంటూ షాక్ ఇచ్చారు. ఈసారి దీపావళి కానుకగా అక్టోబర్ 17న డ్యూడ్ రిలీజ్ లాక్ చేశారు. ఐతే దానికి ముందే ప్రదీప్ ఒఎఐ అక్టోబర్ 17 రిలీజ్ అనౌన్స్ చేశారు. డ్యూడ్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. మైత్రి మేకర్స్ సినిమా కాబట్టి ప్రమోషన్స్ దూకుడుగా ఉన్నాయి. ప్రదీప్ రంగనాథ్ సోషల్ మీడియా ఖాతాలో కూడా డ్యూడ్ కి సంబంధించిన అప్డేట్స్ ఉన్నాయి కానీ ఎల్.ఐ.కె కి సంబంధించిన అప్డేట్స్ ఏవి లేవు. ఎల్.ఐ.కె కూడా అనుకున్న డేట్ కే వస్తుందని టాక్. డ్యూడ్ తెలుగులో మంచి రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే ఒఎఐ వచ్చినా సరే అది తమిళ్ లో తప్ప తెలుగులో రిలీజ్ అయ్యే ఛాన్స్ లు కనిపించట్లేదు. సో డ్యూడ్, ఎల్.ఐ.కె రిలీజ్ ల పై మరోసారి క్లారిటీ రావాల్సి ఉంది. డ్యూడ్ అయితే అక్టోబర్ 17 రిలీజ్ దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే. అక్టోబర్ 17 బాక్సాఫీస్ రేసులో సినిమాలు.. ఇదిలా ఉంటే అక్టోబర్ 17 బాక్సాఫీస్ రేసులో కిరణ్ అబ్బవరం కె ర్యాంప్, సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా రెండు సినిమాలు వస్తున్నాయి. కె ర్యాంప్ మాస్ మూవీగా వస్తుంటే సిద్ధు తెలుసు కదా మంచి లవ్ స్టోరీగా తెరకెక్కింది. ఈ రెండిటికి పోటీగా ప్రదీప్ డ్యూడ్ కూడా ఉంది. మరి ఈ సినిమాల ఫైట్ లో ఏది ఆడియన్స్ చేత సూపర్ అనిపించుకుంటుందో చూడాలి. దీపావళికి ముందే సినిమాల పండగ వస్తుంది. ఐతే ఈ సినిమాల్లో ఏ సినిమాకు హిట్ టాక్ వస్తుందో దీపావళి రెండు రోజులు ఆ మూవీకి ప్లస్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఈ సినిమాల ప్రమోషన్స్ తో ఆడియన్స్ ని తమ వైపుకు తిప్పుకునే ప్రయాత్నాలు చేస్తున్నారు మేకర్స్.



# మొన్న సమంత.. నిన్న శ్రీలీల.. మరి నేడు?



అల్లు అర్జున్.. ఐకాన్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్న ఈయన.. పుష్ప సినిమాతో ఏకంగా నేషనల్ అవార్డు సొంతం చేసుకున్నారు. అంతేకాదు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మేల్ విభాగంలో నేషనల్ అవార్డు అందుకున్న మొదటి హీరోగా కూడా రికార్డ్ సృష్టించారు. పుష్ప సీక్వెల్ గా వచ్చిన పుష్ప 2 సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన 2వ చిత్రంగా నిలిచిపోయింది.ఇదిలా ఉండగా ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తన 22వ సినిమా చేస్తున్నారు అల్లు అర్జున్. ప్రస్తుతం ఎఎ22 ఎ ఎ6 వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రం కోసం హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు పని చేస్తున్నాయి. అంతేకాదు అటు అల్లు అర్జున్ కూడా ఈ సినిమా కోసం ప్రత్యేకంగా 2డి యానిమేషన్ నేర్చుకుంటున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇప్పుడు మరొక అప్డేట్ అభిమానులలో అంచనాలు పెంచుతోంది. విషయంలోకి వెళ్తే.. డైరెక్టర్ అట్లీ ఈ సినిమాలో కమర్షియల్ హంగులతో ఒక ప్రత్యేకమైన సాంగ్ ను ప్లాన్ చేస్తున్నారట. పైగా ఈ పాట కోసం ఒక స్టార్ హీరోయిన్ ను ఎంపిక చేయాలని కూడా అట్లీ ప్లాన్ చేస్తున్నారట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకొని ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఏ హీరోయిన్ నర్తిస్తుందో చూడాలి. సాధారణంగా ఈ మధ్యకాలంలో అల్లు అర్జున్ సినిమాలు అనగానే స్పెషల్ సాంగ్స్ తప్పనిసరిగా ఉండాల్సిందే. ఇప్పటికే పుష్ప సినిమాలో.. అసలు స్పెషల్ సాంగ్స్ జోలికే వెళ్ళని టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత "ఉ అంటావా మావ.. ఉ ఊ అంటావా " అంటూ తన మాస్ స్టెప్ లతో అదరగొట్టేసింది. అంతేకాదు ఈ సినిమా సక్సెస్ లో తన వంతు పాలుపంచుకుంది. తర్వాత వచ్చిన పుష్ప 2 సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీలా కూడా "కిస్ కిస్ కిస్సిక్" అంటూ తన మాస్ ఎనర్జిటిక్ లెవెల్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. అలా మొన్న సమంత.. నిన్న శ్రీ లీల.. మరి నేడు అట్లీ దర్శకత్వంలో రాబోతున్న సినిమాలో అల్లు అర్జున్ తో ఐకాన్ స్టెప్స్ వేయించి రికార్డు సృష్టించబోయే ఆ హీరోయిన్ ఎవరో తెలుసుకోవాలని అభిమానులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. మరి బన్నీ కోసం అట్లీ ఏ హీరోయిన్ ని రంగంలోకి దింపుతారో చూడాలి. అల్లు అర్జున్ 22వ సినిమా విషయానికి వస్తే.. ఇందులో ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే హీరోయిన్గా నటిస్తోంది. ఒక పవర్ఫుల్ మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఒక డాన్ చుట్టూ సాగే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కబోతోంది. కోలీవుడ్ బడా నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాలో నటించబోయే నటీనటుల పేర్లు కూడా తెరపైకి రానున్నాయి.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 'ఆత్రాంగిరే' తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. 'గుడ్ లక్ జెర్రీ', 'రక్షాబంధన్' లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. 'నయి నవేలీ' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. 'తేరే ఇష్క్ మే'లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్పెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. 'ఆర్టికల్ 370', 'ఓఎమ్ జీ 2' లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో 'హక్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.

# రవితేజ 'మాస్ జాతర'.. సరైన మెలోడీ సాంగ్ ఆగయా..




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ ఇప్పుడు మాస్ జాతర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ గా భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. అక్టోబర్ 31వ తేదీన రిలీజ్ అవ్వనుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. దీంతో సినీ ప్రియులు, రవితేజ ఫ్యాన్స్.. మంచి హోప్స్ పెట్టుకున్నారు. అయితే మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన రెండు సాంగ్స్ కూడా ప్రేక్షకులను మెప్పించాయి. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. భీమ్స్ సిసిరోలియెూ అందించిన మ్యూజిక్ కు ఫిదా అయ్యారు. సాంగ్స్ అదిరిపోయాయని అంతా కామెంట్లు పెట్టారు. తాజాగా మేకర్స్ మరో సాంగ్ ను రిలీజ్ చేశారు. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ నుంచి సరైన మెలోడీ హుడియో హుడియో ప్రోమోను సోమవారం ఉదయం విడుదల చేశారు. నా గుండె గాలిపటమల్లె ఎగరేసేవే అంటూ సాగుతున్న సాంగ్ ను దేవ్ రాయగా.. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. హేశం అబ్దుల్ వాహిద్ తో కలిసి ఆయన ఆలపించారు. రవితేజ ? శ్రీలీలపై చిత్రీకరించిన ఈ సాంగ్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. చాలా బాగుందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. లిరిక్స్, కంపోజిషన్, వాయిస్ అన్నీ బాగున్నాయని చెబుతున్నారు. చార్ట్ బస్టర్ సాంగ్ అంటూ ట్రెండ్ చేస్తున్నారు. ఉందని కూడా అంచనా వేస్తున్నారు. కాగా, పక్కా మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న ఆ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫోర్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. లక్ష్మణ్ బేరి, నితీష్ నిర్మల్ , రితు పి సూద్, కృష్ణ కుమార్, పాండు చిరుమామిళ్ల సహా పలువురు నటిస్తున్నారు. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**